


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 187

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

సోమవారం 4 డిసెంబరు 2023

## కొడంగల్ లో భారీ మెజారిటీతో రేవంత్ రెడ్డి ఘనవిజయం

- 30 వేల ఓట్లకు పైగా ఆధిక్యంతో రేవంత్ విక్టరీ
- కొడంగల్ లో పట్నం నరేందర్ రెడ్డి ఓటమి
- కౌంటింగ్ కేంద్రం నుంచి ముందే వెళ్లిపోయిన బీఆర్ఎస్ అభ్యర్థి



**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో ఘనవిజయం సాధించారు. కొడంగల్ లో బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డిపై రేవంత్ దే పైచేయి అయింది. ప్రతి రౌండ్ లోనూ రేవంత్ రెడ్డికే ఆధిక్యం వస్తుండడంతో, పట్నం నరేందర్ రెడ్డి కౌంటింగ్ కేంద్రం నుంచి ముందే వెళ్లిపోయారు. అన్ని రౌండ్ల లెక్కింపు ముగిశాక రేవంత్ రెడ్డి 30 వేల ఓట్లకు పైగా భారీ ఆధిక్యంతో గెలుపొందారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసిన సంగతి తెలిసిందే. రేవంత్ కామారెడ్డిలో సీఎం కేసీఆర్ పైనా పోటీ చేశారు. ప్రస్తుతం కామారెడ్డి నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఇక్కడ కూడా రేవంత్ ఆధిక్యంలో ఉన్నారు. 11 రౌండ్ల లెక్కింపు అనంతరం రేవంత్ ఆధిక్యం 3,335 ఓట్లకు పెరిగింది. మధ్యలో ఓసారి సీఎం కేసీఆర్ లీడింగ్ లోకి వచ్చినా రేవంత్ మళ్లీ పుంజుకున్నారు.

### తెలంగాణలో రేపు కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే విజయం సాధించింది. హస్తం పార్టీ 64 సీట్లలో జయకేతనం ఎగురవేసింది. తెలంగాణ అసెంబ్లీలో 119 స్థానాలు ఉండగా, ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 60 స్థానాలు. ఈ మార్కు కంటే కాంగ్రెస్ మరో 4 సీట్లు ఎక్కువే గెలిచింది. ఈ నేపథ్యంలో, రేపు తెలంగాణలో కాంగ్రెస్ సీఎం ప్రమాణస్వీకారం చేయనున్నారు. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. సీఎం అభ్యర్థి ఎవరన్నది నిర్ణయించేందుకు గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ కు చేరుకుంటున్నారు. ఈ రాత్రికి కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. ఏఐసీసీ పరిశీలకులు కాంగ్రెస్ ఎమ్మెల్యేల అభిప్రాయాలు సేకరించనున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రేపు ఉదయం గవర్నర్ ను కలిసే అవకాశం ఉంది.

## ముఖ్యమంత్రి పదవికి కేసీఆర్ రాజీనామా : ఆమోదించిన గవర్నర్ తమిళిసై

- తమిళిసై సౌందరరాజన్‌కు రాజీనామా సమర్పణ
- ఓఎస్డీ ద్వారా రాజీనామా లేఖను పంపించిన కేసీఆర్
- 64 చోట్ల గెలిచి మేజిక్ ఫిగర్ (60) సాధించిన కాంగ్రెస్

**హైదరాబాద్,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా లేఖను ఓఎస్డీ ద్వారా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు పంపించారు. కేసీఆర్ రాజీనామాను గవర్నర్ ఆమోదించారు. మరోవైపు ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాభవం అనంతరం కేసీఆర్ ప్రగతి భవన్ నుంచి ఫామ్ హౌస్ చేరుకున్నారు. ఆయన తన సొంత వాహనంలో ఫామ్ హౌస్ చేరుకున్నారు. 119 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 64 చోట్ల విజయం సాధించి, మేజిక్ ఫిగర్‌ను అందుకుంది. బీఆర్ఎస్ 39 స్థానాల్లో గెలవడం లేదా ఆధిక్యంలో కొనసాగుతోంది. బీజేపీ 8 చోట్ల విజయం సాధించింది. కాంగ్రెస్‌కు మేజిక్ ఫిగర్ రావడంతో కేసీఆర్ రాజీనామాను సమర్పించారు.




## శ్రీ లక్ష్మీ నృసింహ సోమయాజి వైశ్య సమాజము

(రిజిష్టర్ నెం. 18/2004) మచిలీపట్నం

### సర్వసభ్య సమావేశపు నోటీసు

మన సంఘము యొక్క సర్వసభ్య సమావేశము ది. 24-12-2023 ఆదివారం ఉదయం గం॥ 10-00లకు మచిలీపట్నం, గొడుగుపేట, కోలిసెంటరులోని శ్రీమతి కొల్లిపర లక్ష్మీ నరసమ్మ రావుబహుద్దర్ గంగాధర బాబూరావు ఆర్యవైశ్య కళ్యాణ మందిరం లో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశమునకు మీ ఆధార్ కార్డుతో సహా తప్పక విచ్చేసి పాల్గొని జయప్రదము చేయ కోరుచున్నాను.

### చర్చించనీయ అంశములు

ది.03-12-2023 తేదిన సర్వసభ్య సమావేశములో చర్చించి ఏకగ్రీవముగా ఆమోదించిన తీర్మానాలు ఈ సర్వసభ్య సమావేశము ధృవీకరణ కొరకు

1. ఉపాధ్యక్షులు ప్రస్తుతము వున్న రెండు నుండి మూడునకు పెంచుట గురించి..
2. కార్యదర్శి ప్రస్తుతము వున్న ఒకటి నుండి రెండుకు పెంచుట గురించి.
3. సహాయ కార్యదర్శులు ప్రస్తుతము వున్న రెండు నుండి మూడుకు పెంచుట గురించి.
4. కార్యవర్గ సభ్యుల సంఖ్యను 72కు పెంచుట విషయముపై చర్చించుట గురించి.
5. అధ్యక్ష ఎన్నికకు మన నియమావళిలో "5సి"లో నిబంధనల మార్పు విషయం గురించి. అధ్యక్ష ఎన్నికకు సంబంధించి బైలాలో పొందు పరిచిన "5సి" నిబంధనలోని 6 సంవత్సరములు కార్యవర్గ సభ్యునిగాను, ఒకసారి పాలక వర్గములో చేయవలెనని నిబంధనను మార్చి 6 సంవత్సరములు కార్యవర్గ సభ్యునిగా చేసినా చాలునని, ఒకసారి పాలకవర్గములో చేయవలసిన నిబంధనను తొలగించి అధ్యక్షునిగా పోటీ చేయుటకు అవకాశము కల్పించవలెనని సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదించటమైనది.
6. నూతన కమిటికి ఎన్నికలు జరిగిన పిదప అధ్యక్షునికి, పాలక వర్గమునకు, సలహాలకు, మార్గదర్శులుగా ఉండే వ్యక్తిని అన్వేషించి గౌరవ అధ్యక్షునిగా తీసుకొనవలెనని శ్రీ పల్లపోతు సుబ్రహ్మణ్యంగారి సూచనను సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదించటమైనది.
7. పాలక వర్గము, కార్యవర్గ సభ్యులను రాబోవు రెండు సంవత్సరములకుగాను ఎన్నుకొను నిమిత్తం సర్వసభ్య సమావేశము జరుపుటకు తేది, సమయం, సమావేశము స్థలము నిర్ణయించుట గురించి.
8. అధ్యక్ష, కార్యదర్శులు ప్రవేశపెట్టు ఇతర విషయములు.

మచిలీపట్నం
4-12-2023
అల్పాహారము : ఉదయం గం.9.00లకు

గుడివాడ మోహర్ ప్రసాద్
ప్రధాన కార్యదర్శి



## ఓట్ల నమోదులో అక్రమాలు జరిగితే సహించం

- అక్రమాలు జరిగితే బీ యల్ ఓ లదే బాధ్యత
- టీడీపీ శ్రేణులతో కలిసి పోలింగ్ నమోదు కేంద్రాలను పరిశీలించిన
- నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఎన్నికల కమీషన్ స్పెషల్ క్యాంపెయిన్ లో భాగంగా జరుగుతున్న ఓట్ల నమోదు ప్రక్రియను ఆదివారం గుంటూరు అర్బన్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ పరిశీలించారు. 18 , 22 డివిజన్లకు సంభందించిన పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న బీ యల్ ఓ లను కలిసి ఓట్ల నమోదు ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ ఓట్ల ప్రక్రియలో అక్రమాలు జరిగితే సహించేది లేదన్నారు. ఓట్ల ప్రక్రియలో ప్రజలకున్న సందేహాలను తీర్చాల్సిన బాధ్యత బీ యల్ ఓ ల పైనే ఉందన్నారు. ఫారం 7 పై వెల్లువెత్తుతున్న ఆరోపణల నేపధ్యంలో అధికారులు జాగ్రత్తగా విధులు నిర్వహించలన్నారు. ఓట్ల ప్రక్రియలో ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు తావు ఇవ్వద్దన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఊపిరి లాంటి ఓట్ల నమోదుని సజావుగా నిర్వహించాలన్నారు. ఓట్ల నమోదుపై ప్రజల్లో మరింత చైతన్యం రావాల్సిన అవసరం ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా అధికారులు కృషి చేయాలని నేరేళ్ళ సురేష్ కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి , నగర కార్యదర్శిలు రవీంద్ర , బాషా , టీడీపీ ,జనసేన నేతలు సయ్యద్ షర్ఫుద్దీన్ , షేక్ నాగూర్ , ఉప్పుతల సాంబ , కోలా అంజి , పూసల శ్రీను , రమేష్ , మస్తాన్ వలి , నందూరి స్వామి , చింతకాయల నరసింహరావు ,కోలా మల్లి , పులిగడ్డ గోపి , తిరుమలరావు , ఎర్రబోతు వాసు ,బాలు , కొలసాని బాలకృష్ణ , వడ్డె సుబ్బారావు , సాయి , పరిసపోగు రమేష్ ,గంధం బాబ్జి ,తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకున్న చంద్రబాబు దంపతులు



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** సింహాచలం అప్పన్న స్వామిని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. చంద్రబాబు దంపతులకు వంశపారం పర్య ధర్మకర్త అశోక్ గజపతి రాజు, ఆలయ అధికారులు, జిల్లా రెవెన్యూ అధికారులు ఘనస్వాగతం పలికారు. చంద్రబాబుతో పాటు ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు స్వామి వారి దగ్గరకు వచ్చారు. ఆలయ పురోహితులు చంద్రబాబు దంపతులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## దూండి రాకేష్ ను అరెస్టు చేయడం దుర్మార్గం - పల్లపోతు వెంకటేశ్వర్లు





**విజయవాడ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేష్ ను అరెస్టు చేయడం దుర్మార్గమని ఒంగోలు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కోశాధికారి పల్లపోతు వెంకటేశ్వర్లు మండిపడ్డారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్యవైశ్య వన సమారాధనను అడ్డుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీనివాస్ ను ఇదేమిటని రాకేష్ ప్రశ్నించగా నేడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయానికి చర్చకు రమ్మని సవాల్ విసిరిన వెలంపల్లి చర్చకు వస్తున్న దూండి రాకేష్ ను అరెస్టు చేయించడం పిరికిపంద చర్య అని పల్లపోతు తీవ్రంగా విమర్శించారు. ఇలాంటి అరెస్టులకు తాము భయపడబోమని తోక ముడిచి పారిపోయిన వెలంపల్లి ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య నాయకులు దర్శి వాసు,తుమ్మలపెంట శ్రీనివాసరావు, వలివేటి కృష్ణ బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక సమారాధనలు ఐక్యమత్యానికి వేదికలు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం వడ్రంగి పనివారి సంఘం ఆధ్వర్యంలో మచిలీపట్నం రామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీ నాయకులు హాజరయ్యారు. సంఘ లీగల్ అడ్వైజర్ లంకిశెట్టి బాలాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాలాజీ మాట్లాడుతూ కార్తిక సమారాధన ఐకమత్యానికి వేదికలని, ప్రజలందరూ తమలోని కల్మషాన్ని పక్కన పెట్టి కలిసి ఉండడానికి కార్తీక సమారాధన దోహాద పడతాయని అన్నారు. కార్తీక మాసంలో సముద్ర స్థానం, దీప దీపారాధన, పేదవాడికి అన్నదానం చేయటం ముఖ్య కార్యక్రమాలు చేయడం ద్వారా భగవంతుని సేవ చేసినట్లు అని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వడ్రంగి పని వారి కోసం మచిలీపట్నంలో కాలనీ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని అందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. తన తాతగారు కూడా వడ్రంగి పని ద్వారా జీవితాన్ని ప్రారంభించారని గుర్తు చేసుకున్నారు. వైఎస్ఆర్సిపి యువ నాయకుడు పేర్ని కిట్టు మాట్లాడుతూ వడ్రంగి పని వారి యొక్క నైపుణ్యంతో రాష్ట్రవ్యాప్తంగా మచిలీపట్నానికి గుర్తింపు వచ్చిందని, క్రమం తప్పకుండా ఆర్థిక సమారాధన జరుపుతున్న మచిలీపట్నం వడ్రంగి పనివార్ల సంఘం ఇతర సంఘాలు కి ఆదర్శప్రాయమని అన్నారు. జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ సంపాదించినదానిలో ఆదా చేసుకోవాలని, పనిలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని అన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం గజేంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న విశ్వకర్మ యోజన, ముద్ర వంటి రుణాలను వడ్రంగి పనివాళ్ళు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాజు మాట్లాడుతూ మారుతున్న కాలాన గుణంగా వృత్తిలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు మరియు మచిలీపట్నం వద్దని పనివారి సంఘం అధ్యక్షులు కొక్కిలిగడ్డ వడ్డికాసులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులు అన్ని రంగాలలో ఎదుగుతూ, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు ఉండాలి





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బ్రాహ్మణులు అన్ని రంగాలలో ఎదుగుతూ, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు ఉండాలని ప్రముఖ ఆడిటర్, కేతవరపు శివరాం కుమార్ అన్నారు. ఆదివారం గొడుగు పేట శంకరమఠంలో బ్రాహ్మణ సేవా సంఘం సర్వసభ్య సమావేశం, కార్తీక సమారాధన కార్యక్రమాల్లో ప్రముఖ ఆడిటర్ కేతవరపు శివరాం కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ. బ్రాహ్మణులు అన్ని రంగాలతో పాటు, రాజకీయరంగంలో కూడా ముందుండాలని సూచించారు, గతంలో బ్రాహ్మణులు ఎంతో ఆర్థిక అభివృద్ధి చేసి, అన్ని రంగాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని, నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వేమూరి రామకృష్ణారావు మాట్లాడుతూ. స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్థలం కేటాయించితే, మచిలీపట్నం నగర కార్పొరేషన్ పాలకులు గత రెండు సంవత్సరాల నుండి అనుమతులు ఇవ్వడం లేదని, సోమవారం జరిగే మచిలీపట్నం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో టేబుల్ ఎజెండాగా సదరు అంశాన్ని పెట్టి స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి మచిలీపట్నం నగర కార్పొరేషన్ అనుమతులు ఇచ్చి పనులు మొదలుపెట్టేటట్లు చేయాలని బ్రాహ్మణ సంఘం తరపున పాలకులను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం కార్తీక దామోదర పూజతో ప్రారంభమై బ్రాహ్మణ మహిళలచే లలితా సహస్రనామ పారాయణ, లోక సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన బ్రాహ్మణ ప్రముఖులు, ప్రముఖ ఆడిటర్, కేతవరపు శివరాంకుమార్, జార్జ్ కారినేషన్ ప్రధానోపాధ్యాయుడు, రెండు చింతల వెంకటరమణ, ప్రముఖ రచయిత,ముదిగొండ సీతారావమ్మ, ఆధ్యాత్మికవేత్త, వడ్ల మన్నాటి మారుతి దివాకర్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, వింజమూరి శివరాం, ఉపాధ్యక్షుడు, ఏ ఆర్కే మూర్తి, బ్రాహ్మణ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది, జొన్నవిత్తుల మల్లికార్జున ప్రసాద్, బ్రాహ్మణ సేవా సంఘం కోశాధికారి, మోపర్తి సుబ్రమణ్యం, బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, జమ్మలమడక సేతురామయ్య, పి. వి. ఫణి కుమార్, కె. సత్యనారాయణ శర్మ, జె ఎస్ ఆర్ మూర్తి, బొడ్డపాటి కుటుంబరావు, కాను కొలను ఫణి కిరణ్ శర్మ, ప్రభాకరశర్మ, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా ఉండాలి - మాజీ మంత్రి శిద్దా

- దర్శి ఆర్యవైశ్య వనసమారాధన మహోత్సవము పాల్గొన్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శిద్దా సుధీర్ కుమార్







**దర్శి,కలంకౌంటర్ :** ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా ఉండాలని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పిలుపునిచ్చారు.దర్శి పట్టణము లోని శ్రీ నాగసాయి దత్త ఆశ్రమము నందు కార్తీకమాసం సందర్భంగా దర్శి మండల ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో వనసమరాధన కార్యక్రమాన్నివైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఆర్యవైశ్య మహిళా గౌరవ అధ్యక్షురాలు శిద్దా లక్ష్మీ పద్మావతి, టీటీడీ పాలకమండలి సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ పాల్గొన్నారు, ముందుగా ఆర్యవైశ్య సభ్యులు అందరూ కలిసి పూర్ణకుంభంతో శిద్దా రాఘవ కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికారు, తరువాత సాయి బాబా దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,కార్తీకమాస పర్వదిన సందర్భంగా దీపాన్ని వెలిగించి,వనసమారాధన సభ లో పాల్గొన్నారు. తదనంతరం కమిటీ సభ్యులందరు కలిసి శిద్దా రాఘవరావు,లక్ష్మీ పద్మావతి దంపతులను, సుధీర్ కుమార్ ను శాలువా తో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల నాయకులు, పట్టణ నాయకులు,మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి అన్నప్రసాద భవనానికి రూ 1,00116/-లు విరాళం అందజేసిన దాసరి శ్రీను



**కందుకూరు,కలంకౌంటర్ :** కనిగిరి రోడ్ లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం వెనక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాద వితరణ భవనముకు కందుకూరు వాస్తవ్యులు దాసరి.శ్రీనివాసులు ధర్మపత్ని మాధవిలత అన్నప్రసాద వితరణ భవన నిర్మాణం కొరకు రూ 100116/- విరాళము అందజేశారు. ఈ సందర్భంగా దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప సేవా సంఘం సభ్యులుగా ఉండటం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. శ్రీ అయ్యప్ప స్వామి అన్న ప్రసాద భవనానికి తన వంతు చిరు సాయంగా ఒక లక్ష 116 అందించడం తనకెంతో సంతోషంగా ఉందని అన్నారు. కార్తీక మాసంలో మాల ధారణ స్వాముల అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీ అయ్యప్ప సేవా సంఘం కమిటీ సభ్యులుకే .యస్ .వెంకటేశ్వర్లు(గురుస్వామి) ఇస్కాల.వెంకట నరసింహ నల్లబోతుల.మురళి, మాదాలవెంకటేశ్వర్లు, కాటా.చెంచురామయ్య, దాసరి.శ్రీనివాసులు, ఉన్నం.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని కీలల్లో ఆహుతవుతూ తెలంగాణ ఆకాంక్షలను ఆకాశమంత ఎత్తున నిలిపిన అమరులకు జోహార్లు

- టీపీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డి సంచలన ట్వీట్

**హైదరాబాద్,కలంకౌంటర్ :** ఈ నేపథ్యంలో టీపీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డి సంచలన ట్వీట్ చేశారు. అగ్ని కీలల్లో ఆహుతవుతూ తెలంగాణ ఆకాంక్షలను ఆకాశమంత ఎత్తున నిలిపిన అమరులకు జోహార్లు. శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా నివాళి అర్పిస్తూ అమరుల ఆశయాలు, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలు ఫలించే సమయం ఆసన్నమైంది” అంటూ రేవంత్ ట్వీట్ చేశారు.

## ప్రయాణాలు మానుకొని ఇళ్లల్లోనే సురక్షితంగా ఉండండి - ఎంవిఐ షేక్ మహమ్మద్ రఫీ



**కందుకూరు,కలంకౌంటర్ :** మిచౌంగ్ తుఫాన్ తీవ్రత జిల్లాపై అధికంగా ఉన్నందున అనవసరమైన ప్రయాణాలు చేయరాదని ముఖ్యంగా ఆటోలలో తమ ప్రయాణాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకొని ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని నెల్లూరు జిల్లా ఉప రవాణా కమీషనర్ బి.చందర్ ఆదేశాల మేరకు కందుకూరు ఎం.వి.ఐ షేక్ మహమ్మద్ రఫీ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రయాణికులు వారి వ్యక్తిగత వాహనాలే కాకుండా ఇతరత్రా రవాణా వాహనాల్లో కూడా అత్యవసర పరిస్థితిలో తప్ప ప్రయాణించరాదని ప్రమాద పరిస్థితి తెచ్చుకో రాదని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ట్రావెల్స్ యజమానులతో అందరితో చరవాణి ద్వారా సంప్రదించడం జరిగిందని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కేసీఆర్

- తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి
- సీఎం పదవికి రాజీనామా చేసిన కేసీఆర్
- కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న కాంగ్రెస్

**తెలంగాణ, కలంకౌంటర్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. మొత్తం 119 స్థానాలకు ఎన్నికలు జరగ్గా, బీఆర్ఎస్ కేవలం 39 స్థానాలకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో, సీఎం కేసీఆర్ తన పదవికి రాజీనామా చేశారు. గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ఆయన రాజీనామాను ఆమోదించారు. అయితే, కొత్త ప్రభుత్వం ఇంకా ఏర్పడనందున ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆమె కేసీఆర్ ను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరేంత వరకు ముఖ్యమంత్రి కార్యాలయంలో బాధ్యతలు నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, రాజీనామా లేఖను పంపిన అనంతరం సీఎం కేసీఆర్ యర్రవల్లిలోని తన వ్యవసాయక్షేత్రానికి బయల్దేరినట్టు తెలుస్తోంది.

## ముంచుకొస్తున్న మిచౌంగ్ తుఫాన్

**విశాఖపట్నం,కలంకౌంటర్ :** నైరుతి బంగాళాఖాతంలో ఉన్న వాయుగుండం తీవ్ర వాయుగుండంగా బలపడింది. శనివారం ఉదయం 11.30 గంటలకు నెల్లూరుకు 540 కిలోమీటర్లు ఆగ్నేయంగా, బాపట్ల, మచిలీపట్నానికి 650 కిలోమీటర్లు దక్షిణ ఆగ్నేయంగా కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి ఆదివారం ఉదయానికి తుఫాన్‌గా మారింది. దీనికి మయన్మార్ దేశం సూచించిన 'మిచౌంగ్' అని పేరు పెట్టారు. తరువాత వాయువ్యంగా పయనించి దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు తీరానికి ఆనుకుని నాలుగో తేదీ ఉదయానికల్లా పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత ఉత్తరంగా దిశ మార్చుకుని దక్షిణ కోస్తాకు సమాంతరంగా పయనించి ఈ నెల ఐదో తేదీ ఉదయానికి ఒంగోలు-మచిలీపట్నం మధ్య చీరాల లేదా బాపట్లకు సమీపంలో తీరం దాటుతుందని అంచనా వేస్తున్నారు. తుఫాన్ తీరం దాటేటప్పుడు గంటకు 80 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. ప్రస్తుతం నైరుతి బంగాళాఖాతంలో ఉన్న తీవ్ర వాయు గుండానికి అనుకూలంగా తూర్పు, పడమర గాలులు వీస్తున్నాయి. నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 28 డిగ్రీల వరకు ఉన్నాయి. వీటి ప్రభావంతో తీవ్ర వాయుగుండం బలపడి ఆదివారం నాటికి తుఫాన్‌గా మారి దక్షిణ కోస్తాలో తీరం దాటిన తరువాత కోస్తా మీదుగా పయనించనుంది. ఈ క్రమంలో ఐదో తేదీ రాత్రి వరకు తుఫాన్‌గా కొనసాగుతుంది. తరువాత తీవ్ర వాయుగుండంగా స్వల్పంగా బలహీనపడి ఉత్తర కోస్తా మీదుగా ఒడిశాలో ప్రవేశిస్తుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అందువల్ల ఆదివారం రాత్రి నుంచి ఆరో తేదీ వరకు కోస్తాపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.

**ఈ జిల్లాలపై ప్రభావం :** తీవ్ర వాయుగుండం ప్రభావంతో శనివారం తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురవగా ఆదివారం దక్షిణ కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల, ఉత్తరకోస్తాలో పలుచోట్ల వర్షాలు కురిశాయి. బాపట్ల, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, కడప, నంద్యాల జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయి. 4 న కోస్తా, రాయలసీమల్లో విస్తారంగా, అక్కడక్కడా భారీ నుంచి అతిభారీవర్షాలు కురుస్తాయి.

## టి జీ వెంకటేష్ ను కలిసిన నాయకులు



**కర్నూలు,కలంకౌంటర్ :** శ్రీమతి పంగులూరు సీతమ్మ గారి ఆర్యవైశ్య ధర్మసత్రం సంరక్షణకు ఎల్లవేళలా సహకరిస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు టి జి. వెంకటేష్ ను వారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం మరియు శ్రీమతి పంగులూరి సీతమ్మ ఆర్యవైశ్య ధర్మసత్రం అధ్యక్షులు పామిడి సత్యనారాయణ శెట్టి , ధర్మసత్రం కార్యదర్శి మరియు ఎస్కెపిడి కన్వీనర్ కొండూరి మహేష్ జరుగుతున్న విషయాల గురించి అదే విధంగా భవిష్యత్ కార్యాచరణ గురించి తెలియజేసి సలహాలు సూచనలను తీసుకోవడంజరిగింది..వీరితోపాటు ఎస్ కే పి డి,ధర్మసత్రం కమిటీ సభ్యులు, ఏపీ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ తేజ యశస్వి, ఏలూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాలలో విజయం పై బిజెపి గెలుపు సంబరాలు...



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆదివారం నాడు జరిగిన నాలుగు రాష్ట్రాల ఓట్ల లెక్కింపు లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాలలో భారీ మెజారిటీ తో విజయం సాధించడం జరిగింది. ఇటీవల ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో, నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన ఫలితాలు వెలువడిన నేపథ్యంలో, మూడు రాష్ట్రాల్లో బిజెపి స్పష్టమైన ఆధిక్యతను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే . ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం స్థానిక పోస్ట్ ఆఫీస్ కూడలి వద్ద ,భారతీయ జనతా పార్టీ నాయకులు సంతోషంగా బాణాసంచాను కాల్చి మిఠాయిలను పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య, కందుకూరు పట్టణ శాఖ అధ్యక్షులు మన్నే పల్లి వరప్రసాదరావు, కో ఇంఛార్జి జొన్నాదుల. సురేష్, ప్రధాన కార్యదర్శి చుండూరి మురళీ, పి. గాంధీ, ఎస్టి మోర్చ ఉపాధ్యక్షులు జగన్నాథం వైకుంఠం, ఉపాధ్యక్షులు మాల్యాద్రి నాయుడు, కోశాధికారి చిన్ని పాండురంగారావు, సీనియర్ నాయకులు ముప్వల భూషయ్య, ఘట్టమనేని హరి బాబు, మాటూరి రమేష్ నాయుడు, కార్యదర్శి వెల్లంపల్లి శ్రీధర్, పాకల శ్రీను, జి. మోజస్, రూరల్ మండలం అధ్యక్షులు చల్లా వెంకట రాజా, తానికొండ కోటయ్య ,తుమ్మపూడి శివ, అజయ్ రెడ్డి, గుడ్డేటి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ యువగళం పాదయాత్ర

-పిఠాపురం,కలంకౌంటర్ :







# ఇక నుంచి ప్రగతి భవన్..ప్రజా భవన్

● కాంగ్రెస్ పార్టీ విజయం తెలంగాణ అమరవీరులకు అంకితం ● తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు ● పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,కలంకౌంటర్ :** కాంగ్రెస్ పార్టీ విజయాన్ని తెలంగాణ అమరవీరులకు అంకితమిస్తున్నట్టు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపే అవకాశాన్ని కాంగ్రెస్ నాయకులకు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ప్రజల ఆశయాలు, ఆకాంక్షలను అమలు చేయడానికి ఈ తీర్పు ద్వారా కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరింత పెంచారన్నారు.

**తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు :** ఈ డిసెంబరు 3న తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు. భారత్ జోడో యాత్ర తెలంగాణలో 21 రోజుల పాటు సాగింది. రాష్ట్ర ప్రజలకు ఏ కష్టమొచ్చిన అండగా ఉంటామని రాహుల్‌గాంధీ భరోసా ఇచ్చారు. నన్ను, భట్టి విక్రమార్కను రాహుల్ ఎంతో ప్రోత్సహించారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలకు తెలంగాణతో కుటుంబ అనుబంధం ఉంది. పార్టీ సీనియర్ నేతలు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, హనుమంతరావు తదితర నేతల సహకారంతోనే కాంగ్రెస్ విజయం సాధించింది. ఆచార్య కోదండరామ్ సలహాలు, సూచనలు తీసుకుని ముందకెళ్తాం. కాంగ్రెస్ గెలుపును ప్రజలు విస్పష్టమైన తీర్పు ఇచ్చారు. కాంగ్రెస్ గెలుపును కేటీఆర్ స్వాగతించారు. వారి స్పందనను స్వాగతిస్తున్నా. ప్రతిపక్ష పార్టీగా భారాస సహకరిస్తుందని ఆశిస్తున్నా. ఇక నుంచి ప్రగతి భవన్ ప్రజా భవన్ అవుతుందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

**ఇక నుంచి ప్రగతి భవన్ కాదు.. ప్రజా భవన్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయానికి మద్దతు పలికిన తెలంగాణ జన సమితి నేత కోదండరామ్, మిత్ర పక్షం సీపీఐకి, సీపీఐ మాజీ రాజ్యసభ్యుడు అజీజ్ పాషాలకు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ ప్రజా భవన్ గా ప్రగతి భవన్ మారుతుందన్నారు. ఇక నుంచి ప్రగతి భవన్ కాదు.. ప్రజా భవన్.. అది ప్రజల ఆస్తి.. ప్రజల కోసం వినియోగిస్తాం అని రేవంత్ రెడ్డి చెప్పారు. రేపటి భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీ సారధ్యంలోని ప్రభుత్వం పని చేస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు. 2004-14 మధ్య కాలంలో అందించిన ప్రజా పాలన అందిస్తాం అని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్మాణాత్మక సూచనలు చేయాలని బీఆర్ఎస్ నాయకత్వాన్ని కోరారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, సోనియాగాంధీకి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు, సోదరుడిగా అండగా నిలిచిన, స్ఫూర్తి నిచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి, తనతో సమానంగా ప్రచారంలో పాల్గొన్న ప్రియాంక గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**సత్తా చాటిన కాంగ్రెస్ సీనియర్ నేతలు :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సీనియర్ నేతలు సత్తా చాటారు. వారితో పాటు ఖమ్మం, నల్గొండ జిల్లాలో పార్టీ ఘన విజయం సాధించేలా కృషి చేశారు. ఖమ్మం జిల్లా మధిర నుంచి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, నల్గొండ నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, హుజూర్‌నగర్ నుంచి మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, నాగార్జున సాగర్ నుంచి మాజీ మంత్రి జానారెడ్డి కుమారుడు జైవీర్‌రెడ్డి, కోదాడ నుంచి ఉత్తమ్ పద్మావతి, మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు.

**తెలంగాణలో ప్రజాస్వామ్యం గెలిచింది : ఉత్తమ్ కుమార్‌రెడ్డి..** సూర్యాపేటలోని కౌంటింగ్ కేంద్రం వద్ద మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్యం గెలిచింది.. తెలంగాణలో భారాసకు ఇదే చివరి రోజని వ్యాఖ్యానించారు. ఏఐసీసీ నిర్ణయం మేరకు సీఎం అభ్యర్థిని ప్రకటిస్తారని వెల్లడించారు.

**ఈ విజయం సంతృప్తి నిచ్చింది : భట్టి విక్రమార్క..** మధిరలో ఘన విజయం సాధించిన భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. ఈ విజయం చాలా సంతృప్తి నిచ్చింది. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టినందుకు కృతజ్ఞతలు. ఆరు గ్యారంటీలు, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. నీళ్లు, నిధులు, నియమకాల కోసం పోరాడిన తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే విధంగా పనిచేస్తాం. అత్యధిక మెజార్టీతో గెలిపించిన మధిర నియోజకవర్గ ప్రజలకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు.

**ఈ విజయం సోనియాగాంధీకి బర్త్‌డే గిఫ్ట్‌గా ఇస్తున్నాం : కోమటిరెడ్డి..** సీఎం అభ్యర్థిపై ఎమ్మెల్యేలంతా కలిసి నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ విజయాన్ని సోనియాగాంధీకి బర్త్‌డే గిఫ్ట్ ఇస్తున్నామని అన్నారు. తాను సీఎం రేసులో ఉన్నానా? లేదా? అన్నది అప్రస్తుతమని వ్యాఖ్యానించారు. పీసీసీ అధ్యక్షుడు కాబట్టే రేవంత్‌రెడ్డిని డీజీపీ కలిశారని అన్నారు. జగదీశ్వరెడ్డి డబ్బుతో గెలిచారు. మా మెజార్టీలు చూస్తే అర్థమవుతుంది. నల్గొండ జిల్లాలో 12 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచినట్టే లెక్క అని వ్యాఖ్యానించారు. తన విజయం కోసం 24 గంటలూ కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు కోమటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**డిసెంబరు3 తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది : రాజగోపాల్‌రెడ్డి..** డిసెంబరు 3న తెలంగాణ ప్రజల నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుంది. భారాస హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ చేయబడింది. ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన తెలంగాణలో ఒక కుటుంబం దోచుకుంది. అందుకే భారాసకు ప్రజలు చరమ గీతం పాడారు. నా ఆశయం, లక్ష్యం నెరవేరినందుకు సంతోషంగా ఉన్నా. సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు గిఫ్ట్ ఇచ్చినందుకు సంతోషమని రాజగోపాల్‌రెడ్డి అన్నారు.

## నివేటి మండప నిర్మాణానికి రూ. 50,116 విరాళం అందజేసిన దామా వెంకటేశ్వర్లు



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మొదటి విడతలో భాగంగా ఐదు కోట్ల రూపాయలతో అమ్మవారి జీర్ణోదరణ కార్యక్రమం జరిగింది. అనివేటి మండప నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మండప నిర్మాణానికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఆదివారం దామా వెంకటేశ్వర్లు ధర్మపత్ని రమాదేవి రూ 50116/-లు విరాళాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకి అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.

## కాకతీయ వన సమారాధనకు హాజరైన మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరావు



**పిడుగురాళ్ల,కలంకౌంటర్ :** కార్తీకమాసం సందర్భంగా పిడుగురాళ్ల పట్టణ కమ్మ (కాకతీయ) సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పిడుగురాళ్ల సమీపంలోని రాజుపాలెం మండలం దేవరంపాడు శ్రీ నేతి వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో కార్తీక మాస వన సమారాధన (వన భోజనాలు) 17వ వార్షికోత్సవంలో గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు - సతీమణి నాగమణి , యువ నాయకులు యరపతినేని నిఖిల్ పాల్గొన్నారు. శ్రీనివాసరావు దంపతులను వన సమారాధన కమిటీ నిర్వహణ ఘనంగా సన్మానించారు

# కాంగ్రెస్ పార్టీకి కేటీఆర్ అభినందనలు.. ఓటమిని అంగీకరించిన మంత్రి

● రెండుసార్లు అవకాశమిచ్చిన తెలంగాణ ప్రజలకు కేటీఆర్ కృతజ్ఞతలు ● ఓటమి నుంచి నేర్చుకొని తిరిగి పుంజుకుంటామని ధీమా
● హ్యాట్రిక్ సాధిస్తామన్న తమ గురి తప్పిందన్న కేటీఆర్ ● సిరిసిల్ల నుంచి కేటీఆర్ ఘన విజయం

**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి మంత్రి, సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి కేటీ రామారావు అభినందనలు తెలిపారు. మీకు అంతా శుభం జరగాలని కోరుకుంటున్నానని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కేటీఆర్ ఓటమిని అంగీకరించారు. తమకు రెండుసార్లు అవకాశం ఇచ్చిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజు వచ్చిన ఫలితాలపై తాము బాధపడలేదని, కానీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో



తీవ్ర నిరాశకు గురయ్యామని పేర్కొన్నారు. అయితే ఈ ఓటమిని నుంచి తాము నేర్చుకుంటామని, తిరిగి బలంగా పుంజుకుంటామని వ్యాఖ్యానించారు. హ్యాట్రిక్ సాధిస్తామన్న తమ గురి తప్పిందంటూ మరో ట్వీట్ చేశారు.

**సిరిసిల్ల నుంచి కేటీఆర్ గెలుపు :** మంత్రి కేటీఆర్ సిరిసిల్ల నుంచి విజయం సాధించారు. సిద్దిపేట నుంచి హరీశ్ రావు గెలుపొందారు. ఇబ్రహీంపట్నం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి, మధిర నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క గెలుపొందారు.

# దివ్యాంగుల దినోత్సవం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం మదర్ తెరిసా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఆదివారం 17 డివిజన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం సుల్తానగరం నుండి సివిల్ సర్వీసెస్ కు ప్రిపేర్ అవుతున్న డిగ్రీ పూర్తి చేసిన దివ్యాంగుడు పరసా ఈశ్వర్ కుమార్ కి మదర్స్ థెరీసా సేవా సమితి పుస్తకాలను ఆర్థిక సహాయని అందజేశారు. ఈ సందర్భంగా సమితి గౌరవ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ దివ్యాంగులు పట్ల జాలి చూపటం కాదని, వీలైతే సహాయం చేయాలని అన్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వారి హక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలని అన్నారు. సమితి గౌరవాధ్యక్షులు పైడిపాముల గురు ప్రసాద్ మాట్లాడుతూ మదర్ తెరిసా సేవా సమితి ఆధ్వర్యంలో గత 17 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుమని తెలియజేశారు... మదర్ తెరిసా సేవ స్ఫూర్తితో తమ సంస్థ పేదవాళ్లు వికలాంగులు కుష్ఠ రోగులు కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మంగినపూడి విన్స్ అవుట్ రిచ్ ఫౌండేషన్ చైర్మన్ దేవదాసు మాట్లాడారు.ఈ సందర్భంగా దివ్యాంగులకు దుప్పట్లు చీరలు వంటపాత్రలను సమితి తరపున కుమ్మరి హర్ష నాంచారయ్య అందజేశారు.. ఈ కార్యక్రమంలో దివ్యాంగులకు సహాయ సహకారిగా ఉండే నాగేశ్వరరావు సమితి సభ్యులు పాల్గొన్నారు.

# వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలు





**మచిలీపట్నం,కలంకౌంటర** : వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్, ఆర్యవైశ్య సమాజం ప్రధాన కార్యదర్శి గుడివాడ మెహెర్ ప్రసాద్ జన్మదినోత్సవం సందర్బంగా ఆదివారం కొల్లిపర వారి సత్రంలో ఘనంగా సన్మానం చేశారు. శ్రీ లక్ష్మీ నృసింహ సోమయాజీ వైశ్య సమాజం ఆధ్వర్యంలో గుడివాడ గున్నయ్య శెట్టి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో అన్ని రంగాల ప్రముఖులు, వివిధ అసోసియేషన్ ప్రతినిధులు, కలం కౌంటర్ దినపత్రిక యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.









# జన్మదినోత్సవ సన్మానం



**మచిలీపట్నం,కలంకౌంటర** : ప్రముఖ వ్యాపారవేత్త సామా చందు జన్మదినోత్సవం సందర్బంగా సన్మానించిన వాసవి క్లబ్ ఐ పి సి యండూరి సురేష్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ అన్నం అశోక్ కుమార్, జయవరపు ప్రసాద్ తదితరులు.

# కార్పొరేటర్ అన్నం ఆనంద్ కు సన్మానం





**మచిలీపట్నం,కలంకౌంటర** : స్థానిక కార్పొరేటర్ అన్నం ఆనంద్ వివాహ వార్షికోత్సవ సందర్బంగా కొల్లిపర వారి సత్రంలో ఘనంగా సన్మానించారు.


Machilipatnam vani sweets

వాణి స్వీట్స్
మచిలీపట్నం

నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా...
దీపావళి... సంక్రాంతి... క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు
స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును

నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1



బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్



ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.


Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com